తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
15 నవంబర్ 2025
పేజీలు : 08
Follow :






# శ్రీ చైతన్య హైస్కూల్‌లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

**బోడుప్పల్-జనంసాక్షి :** భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నవంబర్ 14న శ్రీ చైతన్య హై స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ సామ అశోక్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత, క్రమశిక్షణ, నైతిక విలువల పట్ల ఆసక్తి పెంపొందించే ఉద్దేశ్యంతో పాఠశాల వేదికగా వివిధ సాంస్కృతిక, క్రీడా, డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించనట్లు తెలిపారు..పిల్లలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు నిర్వహించిన ప్రత్యేక వినోద కార్యక్రమాలు విద్యార్థులను అలరించాయి. విజేతలకు బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందజేశారు.పిల్లల భవిష్యత్తే దేశ భవిష్యత్తు అని గుర్తు చేస్తూ, ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు ఆశీర్వచనాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులు, సహాయక సిబ్బంది, విద్యార్థులను పాఠశాల నిర్వహణ మండలి ప్రశంసించింది.

## బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల



బాలల దినోత్సవం సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త గాంధీ భవన్ లో పార్టీ నాయకులతో కలిసి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలల హక్కులను కాపాడటం, వారిని రేపటి పౌరులుగా తీర్చిదిద్దడం మనందరీ బాధ్యత అన్నారు. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి రోజున జరుపుకునే బాలల దినోత్సవం నాడు ఆయనకు నివాళులర్పిస్తూ భావి బాలల భవిష్యత్తుకు బాసటగా నిలుద్దమని ఆయన అన్నారు

## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన

**దోమ నవంబర్ 14 జనంసాక్షి :**




పరిగి పట్టణ కేంద్రంలో మాస్టర్ మైండ్స్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిన్నారి ఆరాధ్య నృత్య ప్రదర్శన పాఠశాల బృందాన్ని అలరించింది. మంగళవారం మహానగరం లోని రవీంద్ర భారతి లో నాట్య ప్రదర్శనకు ప్రధాన ప్రశంసలు రావడం తో ఆరాధ్యకి పాఠశాల బృందం చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నారి నృత్య ప్రదర్శన విద్యార్థి విద్యార్థులను పాఠశాల బృందాన్ని అలరించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**యాలాల నవంబర్ 14 ( జనంసాక్షి ) :** దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం యాలాల్ మండల కేంద్రంలో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరియు ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "వరి ధాన్యం కొనుగోలు" కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. దొడ్డు రకం క్వింటాల్ కు రూ. 2,389, సన్న రకానికి రూ. 2,389 తో పాటు రూ. 500 బోనస్ అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# అత్తాపూర్‌లో బైక్ ఢీకొని యాచకుడు మృతి

**రాజేంద్రనగర్, నవంబర్ 14 (జనంసాక్షి) :** అత్తాపూర్ పిలర్ నెం. 118 వద్ద రోడ్డు దాటుతున్న గుర్తు తెలియని యాచకుడు 40-45 సంవత్సరాలు, లాంగర్‌హౌస్ నుండి అత్తాపూర్ వైపుకు వేగంగా, నిర్లక్ష్యంగా వచ్చిన బైక్ (నెంబరు టిఎస్ 12ఈపి0395) ఢీకొట్టింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారంతో చేరుకున్న పట్రోలింగ్ సిబ్బంది మృతదేహాన్ని పీఎంఈ కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఇది తెలంగాణ ఉద్యమకారుల విజయం

- **రేవంత్ రెడ్డి జన్మదిన బహుమానం.. జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ విజయం**



**హైదరాబాద్, నవంబర్ 14 (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు సాధించిన సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి కలిసి తార్నాకలోని డిప్యూటీ క్యాంపు కార్యాలయం వద్ద ఘనంగా విజయోత్సవాలు జరిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొని విజయ సంబరాలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో వచ్చిన ఈ ఘన విజయం.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక జన్మదిన కానుక. ప్రజల ఆకాంక్షలు, మార్పు పట్ల వారి నమ్మకాన్ని ఈ విజయం మరోసారి స్పష్టంగా నిరూపించింది అని తెలిపారు. అలాగే, పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఎన్నికల సమయంలో అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ జూబ్లీహిల్స్ ప్రజలు చూపిన విశ్వాసానికి హృదయపూర్వక ధన్యవాదాలు. కాంగ్రెస్ నాయకత్వంపై ప్రజలకు ఉన్న అభిమానం ఈ ఫలితంతో మరింత బలపడింది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ అభ్యర్థిగా నవీన్ యాదవ్‌కు టికెట్ ఇవ్వడం స్వయంగా రేవంత్ రెడ్డి ప్రత్యేక నిర్ణయం. ఇది ఆయనకు వచ్చిన జన్మదిన బహుమానం మాత్రమే కాదు, యువతకు ఇచ్చిన శక్తివంతమైన సందేశం కూడా. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ఈ విజయోత్సాహాన్ని కొనసాగిస్తుంది అని తెలిపారు.

3




# మల్కాజిగిరిలో కాంగ్రెస్ సంబరాలు

**మల్కాజిగిరి,నవంబర్14(జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందిన సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పటాకులు పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని జూబ్లీహిల్స్ ఓటర్లు అభివృద్ధికే పట్టం కట్టారని అన్నారు. మరో ఎనిమిది సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఇన్చార్జి లక్ష్మీకాంతరెడ్డి, వెంకటేష్ యాదవ్, బీసీ శ్రీను, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్ జి ఎన్ వి సతీష్ కుమార్, సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, సత్యమూర్తి,సంతోష్ రాందాస్ ముదిరాజ్, పిట్టల నాగరాజు, సయ్యద్ మబ్బు, ఫరీద్, సానాది శంకర్,బ్రహ్మయ్య,ఇందిరా ప్రియదర్శిని,ఆశా, ప్రభా, శారద, ఆగమయ్య, కొండగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

3

## బి వి జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు చేయూత

**తాండూరు నవంబర్ 14(జనంసాక్షి) :** మృతుల కుటుంబాలకు బివిజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ సంపత్ కుమార్ చేయూతనందించారు. శుక్రవారం యాలాల్ మండలం లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన ముత్తమ్మ అకాల మరణం చెందారు.అదేవిధంగా పెద్దేముల్ మండలం గొట్లపల్లి గ్రామానికి చెందిన వెంకటప్ప మృతి చెందారు.ఈ విషయం అయా గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న డాక్టర్ సంపత్ కుమార్ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు లొంకా నర్సింలు, రామిరెడ్డి,రఫీక్,గోరె పటేల్, చంద్రప్ప నవీన్ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు.

### నవీన్ యాదవ్ గెలుపు సంబరాలు

## టపాకాయలు పేల్చి స్వీట్లు పంచిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

### మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్

**మోమిన్ పేట నవంబర్ 14 (జనంసాక్షి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపును పురస్కరించుకొని మోమిన్ పేట మండల కేంద్రంలో శుక్రవారం స్వీట్లు పంచి బాణాసంచాలు పెరికారు ఈ సందర్భంగా మోమిన్ పేట మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ఒగ్గు మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. మోమిన్ పేటమండల కేంద్రంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థి, బిఆర్ఎస్అభ్యర్థి మాగంటి సునీతపై 25 వేల ఓట్లకుపైగా మెజార్టీతో ఆయన గెలుపొందారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే ఇది అత్యధిక మెజార్టీ కావడం చాలా సంతోషం అని అన్నారు. ఓట్ల లెక్కింపు మొదలైన దగ్గరి నుంచే నుంచే నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించారు. రౌండ్ రౌండూ అది మరింత పెరిగింది. ఏ ఒక్క రౌండ్లోనూ బిఆర్ఎఫ్ అభ్యర్థి మాగంటి సునీత ఆధిక్యం దక్కించుకోలేకపోయారు. ఈ గెలుపు రేవంత్రెడ్డి సర్కార్ కాంగ్రెస్ శ్రేణులకు ఎంతో ఉత్సాహానిచ్చింది. భారత రాష్ట్ర



సమితి, భాజపా అభ్యర్థులకు 2023 ఎన్నికల కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. భాజపాకు డిపాజిట్ గల్లంతైంది అని మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు అన్నారు వ్యూహాత్మకంగా వ్యవహరి ంచిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ విజయంలో సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అభ్యర్థి ఎంపిక నుంచి ప్రచారం వరకు దగ్గరుండి పర్యవేక్షించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ లక్ష్మారెడ్డి అంగేరి సుధాకర్ రెడ్డి బి వెంకట రెడ్డి మాకీ ప్రజా ప్రతినిధులుకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు సంబరాలు కాంగ్రెస్



**మర్పల్లి నవంబర్ 14 (జనంసాక్షి):** తెలంగా ణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పే జూబ్లీహిల్స్ విజయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యం వద్ద కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవడంతో స్థానిక కాంగ్రెస్ నేతలుతో కలిసి టపాకాయలు కాల్చి మిఠాయిలు ఒకరికొకరు తినిపించుకున్నారు. ప్రజలు ఇచ్చిన ఈ తీర్పుతో బిఆర్ఎస్ పార్టీపై వ్యతిరేకత బట్టబయలు అయిందని ఇకనుండి అయిన అసత్య ఆరోపణలు మానేసి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. గౌరవ ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని వికారాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే స్పీ కర్ గడ్డం ప్రసాద్ కుమార్ నేతృత్వంలో పాలన సాఫీగా సాగుతుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదేవిధంగా ప్రజలు టిఆర్ఎస్ పార్టీనీ సమాధి చేయడం ఖాయమని వారు పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్, బీసీ సెల్ ప్రెసిడెంట్ సర్వేశ్, కాంగ్రెస్ పార్టీ సీనియ0ర్ నాయకులు సలీం, వడ్ల వెంకటేశం, శేఖర్ యాద వ్, దివాకర్, నర్సింలు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి,పా ండు నాయక్, గోపాల్ నాయక్, తక్కలి శేఖర్, మన్నె సురేష్, ధరమ్ సింగ్, వినోద్ శర్మ, ముజ్జు, భరత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. 8



## అగ్ని ప్రమాదాలపై అవగాహన

**కొడంగల్, నవంబర్ 14 (జనంసాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో ఇండస్ వ్యాలీ పాఠశాలలో శుక్రవారం అగ్ని ప్రమా దాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ అగ్నిమాపక అధికారి ప్రభాకర్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది హాజరయ్యారు. అగ్ని ప్రమాదాలకు గల కారణాలు, అగ్నిప్రమాదాల రకాలు, అగ్నిమాపక యంత్రాల వాడకం, మరియు అత్యవసర ప్రతి స్పందన పద్ధతులను వివరించారు. అగ్నిమాపక యంత్రాన్ని ఎలా నిర్వహించాలో, అత్యవసర సమయాల్లో సమర్థవంతంగా స్పందించడం ఎలాగో, ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పాలమూర్ రాజేందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులే టీచర్లు అయిన వేళ

- జెడ్పిహెచ్ఎస్ దండు మైలారం పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



**ఇబ్రహీంపట్నం,నవంబర్ 14 (జనంసాక్షి):** జాతీయ బాలల దినోత్సవంను పురస్కరించుకొని జెడ్పిహెచ్ఎస్ దండుమైలారం పాఠశాలలో పీటీమ్ నిర్వహించడంతో పాటు, స్వయం పరిపాలన దినోత్సవంను కూడ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు అందరు టీచర్లై వివిధ సబ్జెక్టులను బోధించడంతోపాటు, మరికొందరు పీ టి మరియు పీడీ టీచర్లుగా మారి విద్యార్థులను ఆటలాడించడం, యోగాసనాలు వేయించడం జరిగింది. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలను పాఠశాల విద్యార్థులు టీచర్లైన విద్యార్థులు, పాఠశాల టీచర్లు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు చూసి ఆనందించడం జరిగింది. ఈనాటి స్వయం పరిపాలన దినోత్సవం లో ప్రధానోపాధ్యాయులుగా విగ్నేష్, డీఈవో గా భావన, కలెక్టర్ గా అశ్విని పాత్రలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ , ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీదేవి, నివేదిత, సులోచన, రామకృష్ణ, లింగమయ్య, వెంకటరమణ, సుజాత, సుమలత, పుణ్యవతి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ప్రజల తీర్పు హర్షనీయం

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్

**కేశంపేట, నవంబర్ 14 (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో జరిగిన ఉప ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు హర్షనీయమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీత పై భారీ మెజారిటీతో గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గెలుపు సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో గూడ వీరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాలలో కార్యకర్తలు బాణసంచా కాల్చి ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వీరేష్ మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ విజయం ప్రజా విజయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు పట్టం కట్టారన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి గెలుపుకు తోడుగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు రాణి , నాయకులు బీస కరుణాకర్ రెడ్డి , విజయా రెడ్డి , రావుల పెంటయ్య, కోడూరు రాములు , అనసూయమ్మ, ఐలాపురం హరీశ్వర్ రెడ్డి , తుమ్మల గోపాల్, ప్రకాష్ గౌడ్, భీమయ్య, కిష్టయ్య, ప్రకాష్ చారి పాల్గొన్నారు.



## ఘనంగా

## బాలల దినోత్సవ వేడుకలు

**శామీర్ పేట్ (జనంసాక్షి):** శామీర్ పేట్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సీనియర్ ఉద్యమ కారులు, కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ పిల్లలతో కలిసి బాలల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ భారత దేశ మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . పిల్లలకు చాక్లేట్ లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు.. జవహర్లాల్ నెహ్రూ కు పిల్లలన్న పూవులన్న చాల ప్రీతి అని, అందుకే ఆయన జన్మదినం బాలల దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్ ఖాన్ తో పాటు ఉపాధ్యాయులు నాయకులు పి నర్సింహా రెడ్డి, బత్తిని రాజు గౌడ్, ప్రదాన ఉపాధ్యాయులు శంకర్ నాయక్, డి మహేష్,. హరిశంకర్ పాల్గొన్నారు.



### జూబ్లీ హిల్స్ విజయవంతంతో

## రాజేంద్రనగర్‌లో సంబరాలు

**రాజేంద్రనగర్,నవంబర్14(జనంసాక్షి):** జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘన విజయాన్ని పురస్క రించుకుని, రాజేంద్రనగర్ కాం గ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూల దండ అర్పించి నివాళులు అర్పించారు. అనంతరం విజయాన్ని ఆనందంగా జరుపుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో కోరని బాలరాజు, వగ్రీ లలిత్, నందా, నయీం, అంజన్, నర్సింగ్ రావు, నారా యణ ముదిరాజ్, పి.జనార్ధన్, కె. రాజ్‌కుమార్, పి. శ్రీధర్, ఉమా మహేశ్వరి, యాదమ్మ, మాధవి, మగని మహేష్, పతియర నరసింహ, జి. సంజీవ, అనంతన్న, రాజు, ఉమర్, ఎం. శ్రీకాంత్, చెరుకుల రవి, సాయి, ఐలేష్, సందీప్, నికిల్, మనోహర్, మహేష్, కార్తీక్ పాల్గొన్నారు.




### నవీన్ యాదవ్

## గెలుపు అభివృద్ధికి ఆశీర్వచనం

- మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి

**కేశంపేట, నవంబర్ 14 (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమానికి ప్రజలు ఇచ్చిన ఆశీర్వచనం అని మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో బీఆర్ఎస్ పార్టీ దుకాణం బంద్ అయిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యూహం, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి, కార్యకర్తల పట్టుదలతో జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందన్నారు. విజయంలో పాలుపంచుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, ప్రభుత్వానికి విశాల కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా బాలల దినోత్సవం

- మ్యాజిక్ షో ఏర్పాటు, విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం
- కొత్తపల్లి, తక్కళ్ళపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన పీవీఆర్ ట్రస్ట్
- ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి
- పీవీఆర్ ట్రస్ట్ ఫౌండర్ మౌనిక రెడ్డి



యాచారం, నవంబర్ 14(జనంసాక్షి): ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి మరింత సహకారాన్ని అందించనున్నట్లు పీవీఆర్ ట్రస్ట్ ఫౌండర్ మౌనిక రెడ్డి తెలిపారు. శుక్రవారం మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని యాచారం మండలం కొత్తపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో , తక్కళ్ళపల్లి లోని మండల పరిషత్ పాఠశాలలో మధ్యాహ్నం పీవీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ రెండు పాఠశాలలను పీవీఆర్ ట్రస్ట్ ఫౌండర్ మౌని క రెడ్డి ఈ సంవత్సరం దత్తత తీసుకొని పలు మౌలిక సదుపాయాలను కల్పి స్తున్నారు. అందులో భాగంగా గతంలోనే విద్యార్థులను ఆకర్షించేలా పాఠశాలలకు పెయింటింగ్ వేయించి, పలు చిత్ర పటాలను గీయించారు. కంప్యూటర్ లాబ్ కోసం కంప్యూటర్లను బహూకరించారు. విద్యార్థుల కోసం వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా మ్యాజిక్ షో ఏర్పాటు చేసి విద్యార్థులందరికి విద్యార్థికి పెన్సిల్ బాక్స్, పెన్ బాక్స్ లు మొదలగు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పీవీఆర్ ట్రస్ట్ ఫౌండర్ మౌనికా రెడ్డి మాట్లాడుతూ చైల్డ్రన్స్ డేను విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఏంతో సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగమైనందుకు గర్వాంగా ఉందన్నారు. రానున్న కాలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యాచారం మండలం కొత్తపల్లిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, తక్కళ్ళపల్లి లోని మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పీవీఆర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి నిరు పేదలకు వరం

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కేశంపేట , నవంబర్ 14 (జనంసాక్షి) : సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్ నగర్ పట్టణంలోని క్యాంపు కార్యాల యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరు అయిన సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్య బాధితులకు ఆరోగ్యశ్రీ తో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు నివారించే దిశగా సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందజేస్తున్నామని వెల్లడించారు. మండలంలో 20మంది లబ్దిదారులకు 8 లక్షల 42వేల 500 రూపాయలు సీఎం సహాయనిధి చెక్కులు మంజూరయ్యాయని అన్నారు. ఆరోగ్య సమస్యలతో సతమయ్యే నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యకుడు గూడ వీరేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు త్రిప్పిశెట్టి కరుణాకర్, భాస్కర్ గౌడ్, మాజీ సర్పంచ్ లు శ్రీధర్ రెడ్డి ,రాఘవేందర్ రావు , రాములు నాయక్ , నాయకులు చేవెళ్ల నర్సింలు, రాజేందర్ రెడ్డి, ఎండి. ఆమేర్ ,కొట్టం నరేందర్ రెడ్డి, ఎదిరె నాగేశ్వర్ , మధు ,ముత్యాలు, అఖిల్ , శ్రీశైలం ,రాజేందర్ , రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనకే పట్టం

మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్



కేశంపేట, నవంబర్ 14 (జనం సాక్షి) : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న ప్రజా పాలన ప్రభుత్వానికే జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు పట్టం కట్టారని మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో జరిగిన ఉప ఎన్నికలో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు జగదీశ్వర్ అభినందనలు తెలిపారు. పార్టీపై ఉన్న నమ్మకం తోనే జూబ్లీహిల్స్ ప్రజలు నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చిన తీర్పుతో తమ కు బలం చేకూరిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో విజయ దుందుభి మోగిస్తామని జగదీశ్వర్ అన్నారు.

## తొమ్మిది రేకులలో జూబ్లీహిల్స్ గెలుపు సంబరాలు



కేశంపేట, నవంబర్ 14(జనంసాక్షి) : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో భారీ మెజారిటీతో విజయం సాధించడంతో మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ బీస కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలతోనే జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి , గుత్తి శేఖర్, లాలమోని చంద్రయ్య, డాక్టర్ వెంకటేష్, రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భాషమోని శేఖర్, గోన్మే కృష్ణయ్య, రవి నాయక్, కిషన్ నాయక్, సక్రు నాయక్ పాల్గొన్నారు.

## అభివృద్ధికి పట్టం కట్టిన జూబ్లీహిల్స్ ప్రజలు

- నవీన్ యాదవ్ గెలుపు చారిత్రాత్మకం
- కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వై. గిరి యాదవ్



కేశంపేట, నవంబర్ 14 (జనంసాక్షి) : రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభి వృద్ధికి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు పట్టం కట్టారని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వై. గిరి యాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడం పట్ల గిరి యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. నవీన్ యాదవ్ గెలుపు చారిత్రాత్మకమని అన్నారు. ప్రజా పాలనలో నవీన్ యాదవ్ సారథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని గిరి యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## చేవెళ్లలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక

### కాంగ్రెస్ గెలుపు సంబరాలు

చేవెళ్ల, నవంబరు 14 (జనంసాక్షి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించడంతో చేవెళ మున్సిపల్ కేంద్రంలో డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, సహకార సంఘం చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గొనె ప్రతాప్ రెడ్డి, నక్క బుచ్చి రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. టపకాయలు పేల్చి ఆనందంతో స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ..జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో నవీన్ యాదవ్ ఘనవిజయాన్ని కాంగ్రెస్ ఖాతాలో వేసుకున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి నవీన్ యాదవ్ కు 24,711 ఓట్ల మెజార్టీతో సాధించడం కాంగ్రెస్ పార్టీకి గొప్ప విజయమని వారు తెలిపారు. ప్రజా పాలనపై ప్రజల్లో మరింత నమ్మకం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి క్రిష్టా రెడ్డి, మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీలు రెడ్డిశెట్టి మధుసూధన్ గుప్తా, పడాల ప్రభాకర్, భీమయ్య, లోంక శ్రీనివాస్ గౌడ్, గుండాల రాములు, సొసైటీ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు పడాల రాములు, బీసీ సెల్ అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, నాయకులు బురాన్ సురేష్, జగన్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, మైనార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలు ఏవైనా గెలిచేది కాంగ్రెస్సే

- కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇబ్రహీం



కేశంపేట, నవంబర్ 14 (జనంసాక్షి) : రాష్ట్రంలో జరిగే ఎన్నికలు ఏవైనా గెలిచేది కాంగ్రెస్ పార్టీయేనని కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇబ్రహీం అన్నారు. జూబ్లీహిల్స్ నియోజ కవర్గంలో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయ ఢంకా మోగించడంతో ఇబ్రహీం ఆనందం వ్యక్తం చేశా రు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు, రాజకీయ వ్యూహం తోనే నవీన్ యాదవ్ గెలుపొందాడని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలు ప్రజలకు చేరువ కావడంతో ప్రజలు నవీన్ యాదవ్ కు పట్టం కట్టార న్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి నవీన్ యాదవ్ గెలుపుకు తోడ్పడ్డా దన్నారు. విజయంలో పాలుపంచుకున్న జూబ్లీహిల్స్ ప్రజలు, ముస్లిం మైనారిటీ సోదరులకు ఇబ్రహీం ప్రత్యేక కృతజ్ఞత లు తెలిపారు.

## నిర్దవెల్లిలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



కేశంపేట, నవంబర్ 14 (జనంసాక్షి) : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడంతో మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రధాన కూడలిలో బాణాసంచా కాల్చి ఒక రికి ఒకరు స్వీట్లు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్త శ్రీశైలం, నాయకులు బద్ద మల్లయ్య, దిద్దెల ముత్యాలు, రాజేందర్, సిల్వేరు చంద్రయ్య , ప్రవీణ్ గౌడ్, శ్రీకాంత్, సబుద్దీన్, పాల్గొన్నారు.

## అలియాబాద్ చౌరస్తాలో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు



శామీర్ పేట్ (జనంసాక్షి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యదవ్ గెలుపు సంబరాల్లో అలియాబాద్ చౌరస్తాలో అలియాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తుంకి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు, నాయకులతో కలిసి బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యకమంలో ఏఎంసి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ తుంకి భిక్షపతి , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శ్రీకర్ రెడ్డి,ఏల్ల మాజీ సర్పంచ్ మల్లేష్ , మాజీ ఎంపీటీసీ బొగ్గుల వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి రామ్ రెడ్డి , తంటం యాదగిరి , భూమి రెడ్డి నవీన్ రెడ్డి, నాగమల్ల రెడ్డి , ముద్దం రాఘవ రెడ్డి , చిలుగురి మల్లేష్ , ఊరడి వెంకటేష్, నవీన్ చారి , యూసఫ్ ,తుంకి లక్ష్మయ్య , బండి సతీష్ , తలారి సాయి బాబు , నాటకారీ వెంకటయ్య, అబ్బగొని వినోద్, తుంకి చిన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య

### మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్



కొడంగల్ ,నవంబర్ 14(జనంసాక్షి): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు యందు పాత కొడంగల్ తాండలో రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు విద్యా వ్యవస్థపై మెరుగైన విద్యను అందించాల ని ఉద్దేశంతో బాలల దినోత్సవ శుభా సందర్బంగా పండిట్ జవహరల్ నెహ్రూ బాల ల దినోత్సవం శుభ సందర్బంగా స్కూలుకు కంప్యూటర్లను పంపిణీ చేయడం జరి గింది .నూతన కంప్యూటర్లను స్థానిక మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ ప్రారం భించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు హన్మ్య నాయక్ పాఠశాల హెడ్మాస్టర్ రమేష్ సార్ ఉపాధ్యాయుడు శివ సార్ అంగన్వాడి టీచర్ రమాదేవి మరియు శీను నాయక్ తాండ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాన మంత్రి నెహ్రూ 136వ జయంతి బాలల దినోత్సవ వేడుకలు



శామీర్ పేట్ (జనంసాక్షి): తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవర యాంజాల్లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు బాలేశ్ ఆధ్వర్య ంలో మాజీ ప్రధాన మంత్రి పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ 136వ జయంతి, బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి ,రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నర్సింహా రెడ్డి లు హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం నెహ్రూ సేవలను, ముఖ్యంగా విద్యా రంగంపై ఆయన చూపిన ప్రాధాన్యతను స్మరించుకున్నారు.ఈ సందర్బంగా విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు.పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులకు పండ్లు,భోజనం అంద జేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశిరేఖ,రమేష్ చందర్,హేమలత, ప్రశాంత్ నాయక్, మంజులత, నిర్మల,నాగలక్ష్మి,జ్యోతి, ,పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ రుణ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

### అలియాబాద్ మున్సిపల్ కమీషనర్ చంద్రశేఖర్



శామీర్ పేట్ (జనంసాక్షి): మహిళలు కేంద్ర ప్రభుత్వం అందించే రుణ సదు పాయాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అన్ని రంగాల్లో ఎదగాలని అలియాబాద్ మున్సి పల్ కమీషనర్ చంద్ర శేఖర్ అన్నారు. శుక్రవారం అలియాబాద్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ మాధురి ఆధ్వర్యం లో అలియాబాద్‌లో వ్యవసాయ రుణ ప్రోత్సాహక కార్యక్రమానికి ప్రాంతీయ హెడ్ డి.కె. బర్నవాల్ అధ్యక్షత వహించగా, అలియాబాద్ మున్సిపల్ కమి షనర్ చంద్రశేఖర్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో వివి ధ వ్యవసాయ మరియు అనుబంధ రంగాల ఉత్పత్తులు, రుణ పథకాలు గురి ంచి వివరించారు.స్వయం సహాయక సమూహాలు కోల్డ్ స్టోరేజ్,ఫుడ్ ప్రాసెసి ంగ్ మిల్లు ,అగ్రి ఇన్‌ఫ్రా ప్రాజెక్టులు, అగ్రి క్లినిక్స్, గిడ్డంగులు ,పౌల్ట్రీ డైరీ ఇతర వ్యవసాయ అభివృద్ధి పథకాలు పొందవచ్చని అధికారులు వివరిం చారు.ఆర్థిక అక్షరా స్యత ప్రతినిధులు జ్యోతి, డ్వాక్రా ప్రతినిధి నాగశ్రీ లు మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే బ్యాంకు రుణాలు మహిళలు ఉప యోగించుకొని అందరికి ఆదర్శంగా నిలువ్వాలని కోరారు. ఈ సందర్భంగా బెనిఫిషియరీలకు స్పాట్‌లోనే రుణ మంజూరు పత్రాలు లబ్ధిదారులకు అంద జేశారు. మొత్తం 12 కోట్ల రూపాయలు ఈ క్యాంప్ రోజున ప్రాంతంలో మంజూరు చేసి, చెల్లింపు చెక్కు లను అందచేశారు.సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రైతులకు సమగ్ర ఆర్థిక సేవలు అందిస్తూ, వ్యవ సాయ రంగ అభివృద్ధికి నిరంతరం కట్టుబడి ఉందని బ్యాంకు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా గ్రూపు సంఘాల మహిళలు, పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన విగ్రహాల స్థానంలో నూతన విగ్రహాల ప్రతిష్టాపన కోసం ప్రత్యేక పూజలు



నిజాంపేట్ నవంబర్ 14(జనంసాక్షి): కుతుబుల్లాపూర్ నియోజక వర్గం నిజా ంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయంలోగతంలోని పురాతనమైన విగ్రహాలు దెబ్బతిన్న కారణంగా కనకదు ర్గమ్మ అమ్మవారి దేవాలయంలో అదే స్థానంలో నూతన విగ్రహాలకు పునర్ ప్రతిష్టి ంప చేసేందుకు ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి గురు స్వామి , గ్రామ పెద్దలు లీడర్ కొలన్ నరసింహారెడ్డి వారి ధర్మపత్ని పద్మమ్మ ఆధ్వర్యంలో శుక్రవా రం అమ్మవారి నూతన విగ్రహాలకు కళావాహన కార్యక్రమం చేయడం జరిగింది. దెబ్బతిన్న విగ్రహాలను తొలగించి నూతన విగ్రహాలు ప్రతిష్టించడం ప్రత్యేకమైన హోమములు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొర్రా అశోక్ బొర్రా చందు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయంతో

# మణికొండలో సంబరాలు



రాజేంద్రనగర్, నవంబర్14 (జనంసాక్షి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో మణికొండ మున్సిపాలిటీ ఆరెకె సర్కిల్ వద్ద మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు బాణసంచా పేల్చి, స్వీట్లు పంచుకుంటూ ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, ఈ విజయం సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ పాలనపై ప్రజల నమ్మకానికి నిదర్శనమని తెలిపారు. త్వరలో రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ మరింత కృషి చేస్తుందని అన్నారు. సంబరాల్లో శ్రీరాములు, బషీర్, ఏర్పుల కుమార్, శ్రవణ్ కుమార్, గంగాధర్, సంతోష్, హర్షవర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ గెలుపుతో

# కాంగ్రెస్ నాయకుల సంబరాలు

### పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



శంకర్ పల్లి నవంబర్ 14 (జనంసాక్షి): హైదరాబాద్‌లోని జూబ్లీహి ల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందినందుకు శుక్ర వారం శంకర్ పల్లి పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో మున్సిపల్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. టపాకాయలు కాల్చి ఆనందించారు.ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మె ల్యే కాలే యాదయ్య హాజరై ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. అభివృద్ధికి జూబ్లీహిల్స్ ఓటర్లు పట్టం కట్టారని తెలిపారు. నవీన్ యాదవ్ ను సుమారు 25 వేల ఓట్లతో గెలిపించినందుకు జూబ్లీహిల్స్ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. జూబ్లీహిల్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూర్త గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాశెట్టి చంద్ర మోహన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,శంకర్ పల్లి మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాతా ప్రవీణ్ కుమార్, చేకూర్త గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్‌ను కలిసిన నూతనంగా ఎన్నికైన జిల్లా అంబేద్కర్ సంఘం కమిటీ సభ్యులు

నిజాంపేట్ నవంబర్ 14(జనంసాక్షి): కుతుబుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మండల తాసిల్దార్ రాజేశ్వర్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి రాములు నేతృత్వం లో నూతనంగా ఎన్నికైన అంబేద్కర్ సంగం జిల్లా కమిటీ సభ్యులతో కలిసి శుక్రవారం తాసిల్దార్ రాజేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అంబేద్కర్ సంఘ రాష్ట్ర కమిటీ, నూతన జిల్లా కమిటీ సభ్యులతో మర్యాదపూర్వకంగా తాసిల్దారును సన్మానిం చా రు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం మేడ్చ ల్ జిల్లా అధ్యక్షులు ఇందారపు ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఆం ధ్ర రాము , జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద శ్రీనివాస్, దుండి గల్ మండల అధ్యక్షులు కావలి మల్లేష్, దుండిగల్ గ్రామ ప్రచార కార్య దర్శి బిక్షపతి. రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీపీస్ మోత్కూర్ పాఠశాలలో
# స్వయంపాలన దినోత్సవ వేడుకలు
### ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.పాండు



**దోమ నవంబర్ 14 (జనంసాక్షి):** జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ఎంపీపీస్ మోత్కూరు పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులు, పాఠశాల నాయకులు వంటి బాధ్యతలు స్వీకరించి, పాఠశాల నిర్వహణను క్రమబద్ధంగా చేపట్టారు. తరగతులు నిర్వహించడం, పాఠశాల శుభ్రత, నియమ నిబంధనలు పాటించడం వంటి విధులను వారు ఎంతో బాధ్యతతో నిర్వర్తించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో స్వయంక్రమశిక్షణ, నాయకత్వ గుణాలు, బాధ్యత భావం, జట్టు పని, ప్రజాస్వామ్య విలువలు పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. పాండు , ఏ ఏపిసి చైర్‌పర్సన్ డి.రేణుక , అలాగే పాఠశాల బృందం సహకారంతో కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు. చివరగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపాధ్యా యుల ప్రసంగాలు నిర్వహించగా, బాధ్యతలు స్వీకరించిన విద్యార్థులను ప్రత్యేక ంగా అభినందించారు. మొత్తం గా, బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన స్వయంపాలన దినోత్సవం పిల్లలకు స్ఫూర్తిదాయకంగా, స్మరణీయంగా నిలిచింది.

# మన సనాతన ధర్మాన్ని మర్చిపోవద్దు
### డాక్టర్ సీ.హెచ్.ప్రీతి రెడ్డి

**ఖైరతాబాద్, నవంబర్ 14 (జనంసాక్షి) :** మన సంస్కృతి, సంప్రదాయాలు, సనాతన ధర్మాన్ని మర్చిపోవద్దని మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠ్ వైస్ ఛైర్ పర్సన్ డాక్టర్ సీహెచ్ ప్రీతి రెడ్డి అన్నారు. హైబిజ్ వన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్తీక మహోత్స వం కార్యక్రమం నగరంలోని ధరమ్ కరణ్ రోడ్ లోని ఎం.సి.హెచ్ గ్రౌండ్ లో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు హెూమాలు, వ్రతాలు, అభిషేకాలు, పారాయణాలు ఇ లాంటి సకల కార్యక్రమాలను ఒకేచోట జరగనున్నా యి. మొదటి రోజు శ్రీ గణపతి హెూమంతో మొదలై ఆపై వేదాద్రి అర్చకుల ఆధ్వర్యంలో, వేద మంత్రాల ఉచ్చరణలతో శ్రీ మహా చండీ హెూమాన్ని శాస్త్రోక్తం గా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డా.సీహెచ్ ప్రీతి రెడ్డి హాజరై మహాచండి హెూమంలో పాల్గొన్నారు. మొదటి రోజు పూజలకు వందలాది భక్తులు హాజరై భగవంతుని కృపకు పాత్రులయ్యారు.

# వెంకట్రావుపేటలో కార్పొరేటర్ పర్యటన



**అల్వాల్, నవంబర్ 14 (జనంసాక్షి):** అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి వెంకట్రావుపేటలో ప్రతి వీధిని సందర్శిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అంతర్గత రోడ్లు బాగోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆమెకు విన్నవించుకున్నారు. ముఖ్యంగా నీటి గుంతలు తీసి పూడ్చకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. పరిస్థితిని సమీక్షించిన కార్పొరేటర్ వెంట వచ్చిన అధికారులకు వెంటనే మరమ్మతుల పనులు చేపట్టాలని ఆదేశించారు. సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు వరుణ్ దేవ్, శేఖర్, రామారావు, నాయకులు ప్రేమ్‌కుమార్, జార్జ్, సాజిద్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక వసతులు కల్పనలో
# అధికారులు నిర్లక్ష్యం వహించ్చరాదు
### మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి



**తాండూరు నవంబర్ 14(జనంసాక్షి):** ప్రజలకు మౌలిక వసతులు కల్పనలో అధికారులు నిర్లక్ష్యం వహించ్చరాదని మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి పేర్కొన్నారు. శుక్రవారం శాంతినగర్ పరిసర ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి పర్యటించారు. వార్డు నెంబర్ 28 లోని సానిటేషన్, పార్కులను, నీటి సరఫరా ఎలా ఉందని తెలుసుకోవడంతో పాటు తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులు కల్పన విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని, ఫిర్యాదులు అందిన వెంటనే పరిష్కరించేలా చూడాలని కమిషనర్ వివిధ విభాగాల అధికారులను ఆదేశించారు. ఆయన వెంట సానిటరీ ఇన్స్పెక్టర్లు ఉమేష్ కుమార్ ఉమేష్ కుమార్, వెంకటయ్య, ఆర్ ఐ రాములు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు
### కొండ విజయ్ కుమార్



**శేరిలింగంపల్లి, నవంబర్ 14 (జనంసాక్షి) :** నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదిగి భవిష్య సమాజానికి దిశా నిర్దేశకులుగా నిలుస్తారని లయన్స్ క్లబ్ ఆఫ్ హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయకుమార్ పేర్కొన్నారు. జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం చందానగర్ పిజెఆర్ స్టేడియంలో బాలల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా క్రీడల్లో రాణిస్తున్న పసువురు చిన్నారులకు టిఫిన్ బ్యాగ్ లతో పాటు బాల క్రీడాకారులకు విజయ్ స్వీట్లు పంచిపెట్టారు. చిన్నారుల తమ జీవితంలో రాణించలంటే క్రమశిక్షణ ఏంతో అవసరమని, ఒక గొప్ప లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా మొక్కవోని మనోధైర్యంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని విజయ్ కుమార్ తెలిపారు. చిన్నారులు క్రీడా కార్యక్రమాలలో పాల్గొనడంతో పాటు ప్రతిరోజు వ్యాయామం చేయడంద్వారా దేహ దారుఢ్యంతోపాటు క్రమశిక్షణను అలవర్చుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో పలు క్రీడా శిక్షకులతోపాటు చిన్నారుల తల్లితండ్రులు స్థానికులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ ఎంపీపీఎస్
## మణికొండ పాఠశాలలో బాలల దినోత్సవం

**రాజేంద్రనగర్, నవంబర్ 14(జనంసాక్షి):** పీఎం శ్రీ ఎంపీపీఎస్ మణికొండ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా పేరెంట్-టీచర్ సమావేశం నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదాత్మక పోటీల్లో పాల్గొన్నారు. టీచ్ ఫర్ చేంజ్ పిఈజిపి సిస్టం ప్రతినిధులు పాల్గొని విద్యార్థులతో కార్యక్రమాలు నిర్వహించారు. వాలంటీర్ శబానా విద్యార్థులను ప్రోత్సహించి బహుమతులు అందించారు. ప్రధానోపాధ్యాయులు దశరథ్ నాయక్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సిబ్బంది కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## బొంరాస్ పేట మండల వ్యాప్తంగా
# ఘనంగా బాలల దినోత్సవం



**బొంరాస్ పేట,నవంబర్ 14 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఏర్పుమళ్ళ ప్రాథమికోన్నత పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవం వేడుకల్లో భాగంగా పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయులు ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ హరిలాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఇంగ్లీష్ భాషను నేర్చుకొని వారి జీవితంలో గొప్ప గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ఇంగ్లీషు విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు పిక్చర్ టాక్ షో అండ్ టెల్ మరియు రోల్ ప్లే కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల తరపున త్వరలో ఇంగ్లీషు గ్రామర్,స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు ఆన్లైన్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని ఇంగ్లీష్ విభాగము హెచ్ఓడి శివరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఏఎంవో రామ్ మస్తాన్,వైవోసీ జిల్లా కన్వీనర్ విజయ్, హెచ్ఎం వెంకట్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్,మల్లయ్య,అనిల్ కుమార్, ప్రశాంత్ కుమార్,సుశీల, నర్సింలు, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి కౌశిక్ ను ఆశీర్వదించిన డాక్టర్ సంపత్ కుమార్



**తాండూరు నవంబర్ 14(జనంసాక్షి):** తాండూర్ పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్లో శుక్రవారం జరిగిన తాండూర్ పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు మఠం నిరంజన్ స్వామి కుమారుడు మఠం కౌశిక్ నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం లో పాల్గొని కౌశిక్ ను తాండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో తాండూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోర్వర్ నగేష్, తాండూరు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మంకాల్ రాఘవేందర్, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ చారి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి, శివ కుమార్ , కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి , షాది ముభారక్ చెక్కులను
## అందజేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, 15 నవంబర్ (జనంసాక్షి):** కాప్రా మండల కార్యాలయంలో కాప్రా మండలానికి చెందిన 95 మందికి కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాప్రా మండల్ ఎమ్మార్వో రాజేష్ తో కలిసి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చెక్కుల పంపిణీ కార్యాలయం పారదర్శకంగా జరగాలి అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయలతో, పాటు తులం బంగారం ఇవ్వాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది , బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు విద్యతోపాటు

# సామాజిక అంశాలపై అవగాహనా కల్పించాలి






## అంబేద్కర్ వర్సిటీ ప్రొఫెసర్ శ్రీనివాస్

శేరిలింగంపల్లి, నవంబర్ 14 (జనంసాక్షి) : చదువుతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను మిలితం చేసి విద్యార్థులకు అందిచటం అందరి భాద్యత అని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సోషియాలజీ విభాగం ప్రొఫెసర్ బి. శ్రీనివాస్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం రాఘవేంద్ర కాలనీలోని సంస్కృతి హైస్కూల్లో జరిగిన చిల్డ్రన్స్ డే ఉత్సవాల్లో సంస్కృతి గ్రూప్ ఆఫ్ చైర్మన్ మంగళారపు లక్ష్మణ్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న టెక్నాలజీతోపాటు సమాజాన్ని అస్థిరపరిచే అలవాట్లు విద్యార్థుల్లో పెరుగుతున్నాయని, తల్లిదండ్రులు గురువులు పిల్లలను చాలా జాగ్రత్తగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. తమతమ పిల్లలు మంచివారైనా కొన్ని సందర్భాలు వారిని దారి తప్పేలా చేస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చిల్డ్రన్స్ డే ఉత్సవాల్లో భాగంగా సంస్కృతి స్కూల్ మేనేజ్మెంట్ వారం రోజులపాటు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రొఫెసర్ బి. శ్రీనివాస్, సంస్కృతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ లక్ష్మణ్ బహుమతులను అందజేశారు. ఇందులో భాగంగా కొండాపూర్ లోని నకోడ గోల్డ్ షాప్ యాజమాన్యం వెండి రేకులపై ముద్రించిన హనుమాన్ చాలీసా పుస్తకాలను బహుమతులుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులు వివిధ నృత్యాలతో చూపరులను విశేషంగా ఆకర్షించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి గ్రూప్ ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్, బాలరాజ్, విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుపై మండల కాంగ్రెస్

# నాయకుల సంబరాలు

**నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య**

**నవాబుపేట్ నవంబర్ 14( జనం సాక్షి) :** నవాబు పేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుపై నవాబుపేట మండల్ కాంగ్రెస్ పార్టీ వర్షం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు నేపథంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.జూబ్లీహిల్స్ ప్రజలకు నవాబుపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకటరెడ్డి,మండల్ బీసీ సెల్ అధ్యక్షులు జై శ్రీధర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్, జీ నరసింహారెడ్డి,నవపేట్ మాజీ సర్పంచ్ టి మల్లేష్ పి ప్రభాకర్ రెడ్డి,ఎస్ వెంకట్ రెడ్డి,దాన నర్సింలు, పడమటి గోపాల్ రెడ్డి, దానమిరాజ్, లక్ష్మారెడ్డి, కిష్టయ్య, ఆమిర్ ఖాన్, మల్లయ్య,యావపూర్ హనుమంత్రెడ్డి, మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు తిమ్మారెడ్డి పల్లె యువ నాయకులు పాల్గొన్నారు .





### జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గెలుపుతో పట్నంలో

# కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 14 (జనం సాక్షి)**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ గెలుపుతో ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఎన్నికల ఫలితాలు వెలవడిన వెంటనే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు గుమ్మిగుడి బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కాంగ్రెస్ పార్టీ గెలుపుతో కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వెలువరిస్తోందని ఆ పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. ఇదే ఉత్సాహంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీ విజయదుందు విమోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల ఆనంద్ కుమార్, సొప్పరి రవికుమార్ టోనీ, జమాల్పూర్ శ్యామ్ లాల్, మడపు సాయి తేజ, ఎండీ గౌస్, జక్క కరుణాకర్ రెడ్డి, పగడాల నాగేష్, ముత్యాల రాజు, కార్తీక్, జంగయ్య, కిరణ్, నరేష్, ఇమ్రాన్, సోహెల్, అయాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని ఈవెంట్ మేనేజర్ ఆత్మహత్య



ఉప్పల్ నవంబర్ 14 ( జనం సాక్షి ): ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉరేసుకొని ఈవెంట్ మేనేజర్ ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల ప్రకారం వారాసిగూడకు చెందిన తిప్పరం సందీప్కుమార్ (25) రెండేళ్ల క్రితం చెందిన శాంతి అనే యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఏడాది క్రితం నుంచి ఉప్పల్ కల్యాణపురిలో అద్దె ఇంట్లో భార్యతో కలిసి ఉంటున్నాడు. నెల రోజుల క్రితం శాంతిని తీసుకొని వారాసి గూడలోని తన సొంత ఇంటికి వెళ్లగా అక్కడే ఆమె ఇటీవల ప్రసవించింది. బుధవారం సాయంత్రం సందీప్ కల్యాణపురిలోని అద్దె ఇంటికి వచ్చాడు. ఇంట్లోని ఫ్యాన్కు చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. మృతుడి సోదరుడు సాయికు మార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అభిమానం చాటుకున్న విద్యార్థి

మర్పల్లి నవంబర్ 14 (జనంసాక్షి) తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అభిమానంతో ఆయన చిత్రపటాన్ని పెన్సిల్ తో వేశాడు. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని పంచలింగాల గ్రామానికి చెందిన నర్సింలు కుమారుడు బన్నీ మండల కేంద్రంలోని ప్రతిభ భారతి పబ్లిక్ స్కూల్ లో 5 తరగతి చదువుతున్నాడు. శుక్రవారం బాలల దినోత్సవం పురస్కరించుకొని డ్రాయింగ్ కాంపిటేషన్ నిర్వహించగా డ్రాయింగ్ కాంపిటీషన్లో బన్నీ తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చిత్రపటానికి గీసి తన అభిమానాన్ని చాటుకున్నారు. స్పీకర్ చిత్రపటానికి గీసినందుకు ఆ విద్యార్థిని స్కూల్ సిబ్బంది ప్రశంసించారు. భవిష్యత్తులో మంచి ఆర్టిస్ట్ కావాలని ప్రతి ఒక్కరూ బన్నీకి దీవెనలు అందిస్తున్నారు. స్పీకర్ చిత్రపటం గీయడం నాకు ఎంత సంతోషంగా ఉందని బన్నీ చెప్పుకొచ్చారు.

### దళారులను నమ్మి

# మోసపోవద్దు

**టౌన్ ప్లానింగ్ అధికారి బాల శ్రీనివాస్**



**మల్కాజిగిరి,నవంబర్14(జనంసాక్షి) :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేపట్టే వారు నిబంధనల ప్రకారం మాత్రమే నిర్మాణాలు పూర్తి చేయాలని డిప్యూటీ సిటీ ప్లానర్ బాల శ్రీనివాస్ హెచ్చరించారు. రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ భవనాలు, అదనపు ఫ్లోర్లు,గోదాములు,సెల్లార్లు, పెంట్ హౌస్ నిర్మాణాలను నిబంధనలకు విరుద్ధంగా చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకొని నిర్ధాక్షిణ్యంగా కుల్చివేస్తామని స్పష్టం చేశారు. ఎవరైనా దళారులు వచ్చి మున్సిపల్ వ్యవహారాలు చూసుకుంటామని డబ్బులు వసూలు చేస్తే, వెంటనే 9849907703 ఫోన్ చేసి మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. అధికారుల పేరు చెప్పి మోసాలకు పాల్పడే దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు.నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడం వలన భవిష్యత్తులో భారీ నష్టాన్ని, ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. దళారులను నమ్మి మోసపోవద్దని, అక్రమాలకు పాల్పడితే నిర్మాణదారుల తోపాటు దళారులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.




# అహహ్హా భోజనంబు.. ఓహోహ్హో నాకె ముందు...

- వామాక్షి విద్యానికేతంలో అదిరిన వంటలు
- చిల్డ్రన్స్ డే సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్
- నోరూరించిన ఆధునిక, సాంప్రదాయ వంటకాలు
- పోషకాలతో కూడిన ఆహార పదార్థాలు ప్రదర్శన
- చెడు అలవాట్లు దరిచేరనివ్వకుండా అవగాహన

**బడి అంటే చదవడం.. రాయడం.. మానసికోల్లాసానికి ఆటలు ఆడుకోవడం వంటి కార్యక్రమాలకే పరిమితం చేయడం పరిపాటి. అదే నల్లకుంటలోని వామాక్షి విద్యానికేతనం హైస్కూల్ మాత్రం అందుకు భిన్నం. ప్రతియేటా ఏదొక వినూత్న కార్యక్రమాన్ని పిల్లలకు పరిచయం చేస్తూ వారి మానసిక పరిపక్వతకు దోహదం చేసేవిధంగా కృషి చేస్తోంది. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడంలో భాగంగా చిల్డ్రన్స్ డే పురస్కరించుకుని అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. చాచా నెహ్రూ జయంతి నవంబర్ 14 సందర్భంగా శుక్రవారం పాఠశాల ఆవరణలో ప్రదర్శించిన ఫుడ్ ఫెస్టివల్ ఆకట్టుకుంది. చిన్నారులే స్వయంగా తయారుచేసిన సాంప్రదాయ వంటకాలు నోరూరించాయి. తల్లిదండ్రులు సహా టీచర్లు, విద్యార్థులు పలురకాల ఆహార పదార్థాలను లొట్టలేసుకుంటూ మరీ ఆరగించడం సందడి వాతావరణాన్ని తలపించింది.** హైదరాబాద్, నవంబర్ 14 (జనంసాక్షి)

డాక్టర్ శ్రీశ్రీశ్రీ చైర్మన్ ప్రతాప దక్షిణమూర్తి దీక్షిత్ ప్రారంభించిన వామాక్షి విద్యానికేతనం పిల్లలకు చదువుతో పాటు విలువలూ బోధించడంలో ముందుంటోంది. అన్ని కులాలు, మతాలకు చెందిన వందలాది మంది విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ సమాజం పట్ల బాధ్యతతో మెలగాలన్న కోణంలో విద్యార్థులను తీర్చిదిద్దుతోంది. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో భాగంగా గతేడాది సైన్స్ ఫెయిర్ నిర్వహించిన పాఠశాల యాజమాన్యం.. ఈసారి ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని చేపట్టింది. తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థులే స్వయంగా వంటకాలు చేసి వాటిని తీసుకొచ్చారు. తమ ప్రదర్శనతో జంక్ ఫుడ్డు వద్దూ.. సాంప్రదాయ వంటకాలే ముద్దు అనే నినాదాన్ని తెలియజేశారు. కూరగాయలతో వినాయకుడిని తయారు చేసిన విధానం ఆకట్టుకుంది. పల్లీలు, డ్రైఫ్రూట్స్‌తో చేసిన రకరకాల లడ్డులు ఆరోగ్యానికి మంచివనే సంకేతాన్నిచ్చారు. అన్నిరకాల సలాడ్‌లు, గులాబ్ జామూన్, రస్‌మలాయి, షేర్‌కుర్మా, జిలేబీలు, డబుల్‌కా మీఠా వంటి సీటు పదార్థాలు రుచికరంగా ఉన్నాయి. జ్యూస్‌లు, చాట్, బజ్జీ, స్నాక్స్‌లోనూ రకరకాల ఐటమ్స్‌తో అబ్బురపరిచారు. పనీర్ బిర్యానీ, మసాలా బాత్, వెజ్ ఫ్రైడ్‌రైస్, గోంగూర రైస్, టమాటో రైస్, క్యారట్ రైస్‌లు కూడా విద్యార్థులు ప్రదర్శనలో ఉంచారు. ఈ ఫెస్ట్‌తో స్కూల్ వాతావరణం సందడి సందడిగా మారిపోయింది. విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం కనిపించింది. వంటకాలు చేసిన విద్యార్థులను టీచర్లు అభినందించారు.










## విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు

**కె సుకన్య, కరస్పాండెంట్**



ఫుడ్ ఫెస్టివల్ మంచి కార్యక్రమంగా నిలిచింది. దీనివల్ల పిల్లల్లోని సృజనాత్మకత కూడా బయటపడుతుంది. ఎంతో శ్రద్ధతో చేసిన వంటకాలను విద్యార్థులతో పాటు టీచర్లందరూ తిన్నారు. చాలా రుచికరంగా ఉన్నాయి. అందరి సహకారంతో ఈ ఫెస్ట్ సక్సెస్ కావడం సంతోషంగా ఉంది. విద్యార్థులకు ఇది కొత్త ఉత్సాహాన్నిచ్చింది.

## ఆరోగ్య సూత్రాలను తెలియజేసేందుకే.. :

**సువర్ణ లత కులకర్ణి, ప్రిన్సిపాల్**



జంక్‌ఫుడ్‌లతో అనారోగ్యాల బారిన పడుతున్న తరుణంలో వాటిని దూరం చేయాలనే ఉద్దేశంతో ఈ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించాం. చెడు అలవాట్లు పిల్లల దరిరాకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది. అదేవిధంగా ప్రతియేటా చిల్డ్రన్స్ డే పురస్కరించుకుని ఏదొక కార్యక్రమం చేపడుతున్నాం. దీంతో విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం కనబడుతోంది. చదువుతో పాటు ఆహార నియమాలు కూడా ఈరోజుల్లో ముఖ్యమని విద్యార్థులు చాటడం సంతోషంగా ఉంది.



# సెయింట్ జోసఫ్ పబ్లిక్ స్కూల్‌లో సందడిగా చిల్డ్రన్స్ డే

**హైదరాబాద్ (జనంసాక్షి) :** కింగ్ కోఠిలోని సెయింట్ జోసఫ్ పబ్లిక్ స్కూల్‌లో చిల్డ్రన్స్ డే సందర్భంగా సందడి వాతావరణం నెలకొంది. ఆకట్టుకునే దుస్తుల్లో పాఠశాలకు వచ్చిన చిన్నారులు ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ట్, క్రాఫ్ట్‌తో పాటు డ్యాన్సులు, ఆటలతో విద్యార్థులు అలరించారు. సెకండ్ క్లాస్ (హెచ్)లో కీర్తి టీచర్ ఆధ్వర్యంలో పిల్లలు ఆర్ట్, క్రాఫ్ట్‌తో ఆకట్టుకున్నారు. కాగితాలతో చేసిన వివిధ కళాకృతులు చూసి టీచర్లు అభినందించారు. ప్రిన్సిపాల్ రెబెకా, ఇన్‌చార్జి లిదియా రెడ్డి వివిధ కార్యక్రమాలను పర్యవేక్షించి చిన్నారులను ప్రోత్సహించారు.



# ఆధునిక యుగంలో కొరవడుతున్న స్నేహ బంధాలు

స్నేహం ఒక మధురం, కానీ మధురజ్ఞాపకంగా మిగిలిపోయే పరిస్థితులు దాపురించాయి నేటి ఆధునిక యుగంలో, నాటి స్నేహాలు మనస్సును మాత్రమే చూసేవి, స్థాయి, హోదాలు కనిపించేవి కాదు. పెద్ద తప్పు జరిగినా మనస్సులో దాచుకునేవాళ్ళు, ఎక్కడ కలిసినా మనసుపొర్తిగా బావాలు పంచుకునేవాళ్ళు, తప్పు చేస్తే గురువులా హితబోద చేసేవాళ్ళు, సన్మార్గంలో మారడానికి చేయుత నిచ్చేవాళ్ళు, పొరపాట్లు జరిగినా సర్దుకుపోయేవాళ్లు. నేటి ఆధునిక సమాజంలో స్నేహం అంటేనే ఒక వ్యాపారం, ఆస్తులు, అంతస్తులు, హోదాలు చూసి స్నేహం చేసే స్నేహబంధాలు అడుగడుగునా కనిపిస్తాయి. చిన్న పొరపాటు జరిగినా భూతథంలో చూసి పెద్దదిగా అనిపించేలా ప్రవర్తిస్తున్నారు, కలసినప్పుడు నవ్వుతూ మాట్లాడుతూ, పక్కకి వెళ్లిపోయిన క్షణమే తప్పుడు ప్రచారం చేసే స్థాయిలో స్నేహాలు ఉన్నాయి. స్నేహితుల కొరత ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు స్నేహితుల కొరత ఏర్పడింది. 1960 ప్రాంతంలో ఒక్కక్కరికి 100 మంది స్నేహితులు ఉండేవారట. 1990 లలో ఒక్కొక్కరికి 5 గురు స్నేహితులు ఉండేవారు. ఇప్పుడు ఒక్కరు ఉండటం కూడా గగనమే. దేశంలో 12% జనాభాకు స్నేహితులు లేరని ఒక సర్వేలో తేలింది. నేటి పరిస్థితులలో స్నేహం అంటే ఏమిటి ? ఎక్కడ ఉంటుంది, ఎలా ఉంటుంది అనే ప్రశ్నలు ఉద్భవించి స్థాయిలో ఉంది. కనుమరుగైపోయిన స్నేహ బంధాలు. బాల్యం నుంచే పిల్లలకు స్నేహం విలువ తెలియజేస్తే వాళ్లలో మంచి ఆలోచనలు రేకెత్తుతాయి, సన్మార్గంలో వెళ్ళడానికి అవకాశం ఉంటుంది, స్వచ్ఛమైన స్నేహాలను అనుభవిస్తూ స్నేహాలను దృఢం చేసుకుకుంటారు. స్నేహితులతో ముఖాముఖి గడిపే సమయం గతంలో 1 గంట ఉంటే ప్రస్తుతం 05 నిమిషాలకి పడిపోయింది. అది కూడా గగనమే, కలసిన ముబావకంగా మాట్లాడడమే తప్ప, మనస్సు విప్పి మాట్లాడే సందర్భాలు లేవు, మంచి స్నేహితులు లైఫ్ ఇన్సూరెన్స్ లాంటి వారు. స్నేహితులు లేనివారు రోజుకు 20 సిగరెట్లు తాగినంత స్ట్రెస్ అనుభవిస్తారట. మంచి స్నేహితులు ఉన్నవారిలో రక్తపోటు, గుండె వ్యాధులు తక్కువని పరిశోధనలు తెలుపుతున్నాయి. స్నేహితులు తోడుగా ఉన్నవారు ఆహ్లాదంగా ఉంటారు, వ్యాయామం, క్రీడలు, ఇతర కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. వారి సాంగత్యంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కానీ స్నేహితులు ఊరికినే ఏర్పడరు. స్నేహానికి సమయం పెద్ద పెట్టుబడి, కనీస పరిచయం ఏర్పడాలంటే గంటలు కలసి గడపాలి, ఒక మాదిరి స్నేహం ఏర్పడాలంటే రోజులు పట్టొచ్చు, గట్టి స్నేహం ఏర్పడాలంటే రెండు సంవత్సరాలు అయినా పడుతుంది, ఎవ్వరి వద్దనైనా ఇంత సమయం ఉందా ఇప్పుడు. ఒక సారి మంచి స్నేహం ఏర్పడ్డాక దానిని నిలుపుకోవాలంటే రోజూ కొంత సమయం కేటాయించాలి. ఇక పని చేసే ప్రాంతంలో స్నేహం అనుకునేది చాలా వరకు ఉపరితల ముచ్చటే. ఇక సోషల్ మీడియా ఫేస్ బుక్ వాట్సాప్ స్నేహాలు జోరుగా ఉంటాయి, కానీ నిలుపుకోవడం కష్టమే, పబ్బులు, బార్, రెస్టారెంట్ స్నేహాలు మత్తు ఉన్నంత వరకే స్నేహం జోరుగా కనిప్పిస్తుంది, మత్తు దిగిందా మొత్తం జీరోనే, మనిషిలో ఆశ పెరిగి అత్యాశగా మారినరోజే నిజమైన స్నేహానికి సమాధి అవుతుంది, కాలానుగుణంగా మొత్తం మీద స్నేహానుభంధాలు తగ్గిపోతున్నాయి. అనేక కారణాలు ఉన్నప్పటికీ " సమయం లేదు మిత్రమా" అనేదే అతి పెద్ద కారణం మైతే, వాళ్ళ జీవితాలలో దగ్గరగా ఉండకపోవడం కూడా ఒక కారణం. నిజమైన స్నేహాలను పెంపొందించండి, అది మీ భవిష్యత్తు తరాలకు వారధి అవుతుంది.



**డాక్టర్. వై. సంజీవ కుమార్,**
**ఫౌండర్ ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్**
**9393613555,**
**9493613555.**



# జిల్లా విద్యార్థి రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటడం గర్వకారణం



**మల్దకల్ నవంబర్ 14 (జనంసాక్షి)** రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీల్లో జిల్లాకు చెందిన విద్యార్థి కేశవర్ధన్ ప్రథమ బహుమతి సాధించడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. టీ- శాట్, తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీలలో మల్దకల్ మండలం అమరవాయి గ్రామ జెడ్పిహెచ్ఎస్ పదవ తరగతి విద్యార్థి కేశవర్ధన్ ప్రథమ బహుమతి సాధించటం జరిగింది. ఈ ఉపన్యాస పోటీల్లో 33 జిల్లాల నుంచి విద్యార్థులు పాల్గొనగా, టీ-శాట్ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో కేశవర్ధన్ అద్భుతమైన వాగ్దాటితో, అనర్గళంగా ప్రసంగించి జోగులాంబ గద్వాల జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో వినిపించేలా చేశారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శుక్రవారం తన ఛాంబర్ లో విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్, గైడ్ ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పుడున్న సమాజంలో ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి

## ఆరోగ్యంగా జీవించాలంటే వ్యాయామం అవసరం

## లయన్స్ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి




**కల్వకుర్తి నవంబర్ 14(జనం సాక్షి) :** ప్రపంచ డయాబెడిస్ దినోత్సవం సందర్భంగా సమాజంలోని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా జీవించాలంటే శారీరక శ్రమ, వ్యాయామం అవసరమని లయన్స్ డిస్టిక్ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ సంయుక్త ఆధ్వర్యంలో డయాబెటిక్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు డయాబెటిక్ వ్యాధి విస్తరిస్తున్నదన్నారు. నేటి సమాజంలో ఆహారపు అలవాట్లు వ్యవహార చెలి ఈ వ్యాధి వ్యాప్తికి ప్రధాన కారణమన్నారు. డయాబెటిక్ వచ్చినవారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా ఆహార అలవాట్లను మార్చుకోవడంతోపాటు ప్రతినిత్యం వ్యాయామంతో పాటు వాకింగ్ చేయాలన్నారు. ప్రతిరోజు వాకింగ్ చేయడంతో పాటు 6 నుండి 8 గంటలపాటు నిద్రవసరమన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వైద్యులను సంప్రదించి డయాబెటిక్ పరీక్ష చేయించుకోవాలని మహేంద్ర కుమార్ రెడ్డి కోరారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని లయన్స్ డయాగ్నొస్టిక్స్ సెంటర్ లో 45 మందికి ఉచితంగా పరీక్షలు లయన్ సంపత్ కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీధర్, ఆమనగల్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, డయాబెటిక్ క్యాం చైర్మన్ వాడకట్టు సంపత్ కుమార్ , మాజీ గవర్నర్ జూలూరు రమేష్ బాబు,రీజియన్ కార్యదర్శి తలసానివెంకటరెడ్డి, డాక్టర్ దామోదర్ రెడ్డి,డాక్టర్ శివరాం, కల్వకుర్తి క్లబ్ కార్యదర్శి కల్మచర్ల గోపాల్, నరసింహారెడ్డి ,కల్వ మనోహర్, చంద్రశేఖర్, గుబ్బ కిషన్ ,శివ జగదీశ్వర్ , మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి,మయూరి వేణు గోవింద శ్రీనివాస్, బీచని బాలకృష్ణ ,శ్రీనివాస్, కంది ప్రవీణ్ ,పాపిశెట్టి శ్రీనివాస్, రవి గౌడ్,జూలూరు వీరేష్, దారమోని గణేష్ గంధే రవి, శ్రీనివాసరెడ్డి, కొరివి వెంకటయ్య, విజయ భాస్కర్ రెడ్డి, శ్యాంబాబు, చేయూత ఫౌండేషన్ సభ్యులు, లైన్స్ క్లబ్ కల్వకుర్తి, ఆమనగల్లు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సంచార జాతుల బాలలతో బాలల దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** బాలల దినోత్సవం సందర్భంగా సంచార జాతుల చిన్నారులతో కలిసి ఆనందంగా వేడుకలను నిర్వహించామని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై సంజీవ కుమార్ తెలిపారు. చిన్నారులకు పలకలు, బలపాలు, ఆట వస్తువులు, వివిధ రకాల తినుబండారాలు అందజేస్తూ వారి ముఖాల్లో చిరునవ్వులు పూయించారు. నేటి బాలలే రేపటి పౌరులు. కానీ రేపటి పౌరులుగా మారాల్సిన ఈ బాల్యానికి సరైన విద్య, క్రీడల పై అవగాహన, సమతుల ఆహారం ఇంకా అందడం లేదు. ముఖ్యంగా వీధిబాలలు, సంచార జాతుల పిల్లలు ప్రాథమిక హక్కులకు కూడా నోచుకోవడం లేదన్నది అత్యంత బాధాకరం. ఇలాంటి వర్గాల కోసం ప్రభుత్వం మరింత ప్రభావవంతమైన కార్యక్రమాలను రూపొందించి ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని తదితరులు పాల్గొన్నారు.

